
స్త్రీల శీలాన్ని తృణప్రాయంగాభావించే ఆ కామాంధుడికి ఆమెచెప్పిన గుణపాఠం?

# వ్యాపారం

సిహెచ్. కామేశ్వరి కథ

వెన్నెల పల్చగా విశ్వమంతా వ్యాపించిన వేళ, కొబ్బరాకులు చంద్రకాంతికి తళతళలాడే వేళ, చల్లని పిల్ల గాలులతో జగమంతా సేదదీరే చల్లని వేళ, డాబామీద పచార్లు చేస్తున్న సౌదామిని మనసు పరిపరివిధాలుగా ఆలోచిస్తోంది. తనవింత ఆలోచనలకి, అశాంతికి గురిచేసిన దివాకర్ ఈ పాటికి హాయిగా నిద్రోతూ ఉండి ఉంటాడు. కాని, తనింత అశాంతిగా ఉన్నందుకు కారణం తనే అని, ఒకసారయినా దివాకర్ అనుకొని ఉంటాడా ? అని అనుకోగానే, అప్రయత్నంగానే వూహూ... అనుకుంటూ అడ్డంగా తలాడించింది సౌదామిని తనలో తానే. 'అలా అనుకునే వాడయితే, తననంత ఘోరంగా. .. అలా... చేస్తాడా? చేసి, తనకి అలాంటి లెక్చర్ యిచ్చి, తన మనసుని చిత్రవధ చేస్తాడా? స్త్రీ జాతిపై ఏ మాత్రం గౌరవం లేకుండా ఆడది కేవలం భోగవస్తువు అని భావించి తనకి అతను చేసిన అన్యాయానికి అతనిపై ఎలాంటి చర్యా తీసుకోకుండా బేలగా, అబలగా మిగిలి పోవల్సిందేనా? అన్న ఆవేదనలో ఉన్న ఆమెకు 'ఆ రోజు సోమవారం' అని గుర్తు వచ్చింది. ఆ గుర్తు రావడంతోనే సరిగ్గా వారం క్రింద యిదే సోమవారం దివాకర్ తనపై చేసిన ఆ కృత్యం గుర్తుకు వచ్చి, కళ్లు నీటి చెలమలయివాయి. శరీరం నిలవెల్లా జుగుప్సతో వణికితే మనసు మాత్రం ఆ జ్ఞాపకాలను తవ్వి పోస్తోంది. ఆ జ్ఞాపకాలలో సౌదామిని కొట్టుకుపోతోంది.

* * *



ఆ రోజు సోమవారం తమ ఫ్యాక్టరీకి శెలవు.తన రూమ్మేట్ వనజ ఆఫీసుకి వెళ్లిపోయింది. ఈ రోజయినా అమ్మకి ఉత్తరం రాయాలనుకొంటూ మొత్తం వారం రోజుల బట్టలు ఉతికి ఆరేసి అన్ని పనులు చకచకా ముగించుకొని శుభ్రంగా తలంటుపోసుకొని అలసటతో మంచంపైన వడుంవాల్చిన తనకు మగతగా నిద్రపట్టేసింది.

మాంఛి నిద్రలో ఉండగా, ఎవరో తలుపు కొడ్తున్న శబ్దం విని, అలాగే నిద్ర మత్తుతో వెళ్లి, తలుపు తీసింది. ఎదురుగా తమ పక్క పోర్షనులోని బ్యాచిలర్ దివాకర్. అతన్ని చూస్తూనే చిరాగ్గా ముఖం చిట్లించి "ఏమిటండీ? ఏం కావాలి?" అనడిగింది. ఆ మాటకి దివాకర్ తనవైపు తీక్షణంగా చూస్తూ "మీ రూమ్మేట్ వనజ నా బుక్స్ తీసుకొన్నారు అవి నా ఫ్రెండ్వి. రిటర్న్ చేయాలి" అని అన్నాడు నసుగుతున్నట్లుగా. అతని మాట పూర్తి కాకుండానే "ఓహ్ ఆ బుక్స్ కావాలా? ఉండండి చూసి యిస్తాను'' అని అంటూ తనూ వనజ పడుకొనే బెడ్ రూమ్లోకి వెళ్లి అల్మరాలో ఉన్న బుక్స్ వెతుకుతుండగా తన వెనుకనే అలికిడి విన్పించి, కంగారుగా వెనుతిరిగి తన చుట్టూ చేతులువేసి కౌగిలించుకోబోతున్న దివాకర్ కన్పించి ఒక్క నిముషం గొంతు నుండి మాట పెగలక నిశ్చేష్టురాలయిపోయి ఆ పై తేరుకొని, అతని పట్టు నుండి విడిపించుకోవడానికి ప్రయత్నిస్తుంటే అతను మరింత బలంగా తనని, అతని శరీరానికి అదిమేసుకొంటూ అతనిని తిడుతున్న తన పెదవులని, బుగ్గలని గాట్లు పడేలా కొరుకుతూ, తన ఒంటిని ఎక్కడెక్కడో తడిమేస్తూ నొక్కేస్తుంటే తన బావ కోసం అతి పదిలంగా దాచుకున్న తన అందాలన్నింటినీ ఈ దుర్మార్గుడు దోచేస్తున్నాడన్న ఆవేశంతో దివాకర్ జుట్టుపీకి, రక్కి, అతని ఒళ్లు రక్తాలుకారేలా గిచ్చి అతన్ని విడిపించుకోవడానికి శత విధాల ప్రయత్నం చేసింది తను. కాని అతని పశుబలం ముందు తను గెలవలేకపోతోంది. అతి దీనంగా బతిమిలాడింది. 'తనకి పెళ్లి కుదిరిందని, తన జీవితం నాశనం చేయొద్దని బతిమిలాడినా వినకుండా తనని అమాంతం చేతులమీదుగా ఎత్తి మంచంపై పడేసి తన రెండు చేతులను ఒక్క చేత్తో ఒడిసి పట్టి, బలవంతంగా తన ఒంటిపై ఉన్న, చీర, జాకెట్టు, బ్రా, పెటీకోట్, సమస్తం ఒలిచిపారేసి వివస్త్రగా చేసి పారేసాడు. అంతవరకు కన్నతల్లి కూడా చూడని తన పరువాల సోయగాలు, సూర్యరశ్మి కూడా సోకని భాగాలు ఆబగా తడిమేస్తూ పాశవికంగా కొరికేస్తూ క్రూరాతిక్రూరంగా మొరటు తనంగా, అతను తనని ఆక్రమించుకుంటుంటే తన లేత శరీరంలోని సున్నిత మయిన సుకుమారమయిన అవయవాలు చిదిమిన గులీబీ మొగ్గలా వసివాడిపోతుంటే, భరించలేని బాధతో గిలగిలలాడుతున్న తనకు స్పృహ తప్పిపోయింది.

ఎప్పటికో తెలివి వచ్చిన తను కన్నులు తెరచి చూసేసరికి తన ముంగురులు సవరిస్తూ నుదుటిని ముద్దాడుతున్న దివాకర్ కన్పించాడు. అసహ్యంతో అతని చేయి విసరికొట్టి విసురుగా లేవబోయిన తనకు తన శరీరం అస్సలు సహకరించలేదు సరికదా! ఒంటిమీద ఏ మాత్రం ఆచ్ఛాదన లేదని గ్రహించిన తను సిగ్గుతో మనఃశ్శరీరాలు చచ్చిపోయినట్లయి పక్కనే ఉన్న తన చీరని అస్తవ్యస్థంగా చుట్టుబెట్టుకొని పక్క గదిలోకి వెళ్లి కన్నీరు మున్నీరుగా విలపించి ఎలాగో యింకో బట్టలు వేసుకొని మండిపోతున్న మనస్సుతో, నిస్త్రాణగా తూలుతున్న

శరీరంతో బెడ్ రూములోకి వచ్చి యింకా అక్కడే మంచంపై కూర్చుని సిగరెట్ కాలుస్తున్న దివాకర్‌ని చూడగానే ఆవేశం పెల్లుబికి ''నీమడా యింకా యిక్కడే ఉన్నావా?'' సిగ్గులేదూ! ఇంకేముందని నాశనం చేయడానికి. ఇలా నన్ను నాశనం చేయడానికేనా? ఆనాడు ప్రేమా, దోమా అంటూ కబుర్లు చెప్పావు. ఇలా సర్వనాశనం చేసి నా ఉసురు పోసుకున్నావు. ఇక్కడి నుండి బయటికి పో... గెటవుట్ అయ్ సే... అని రొప్పుతూ ఆవేశంతో అరుస్తున్న సౌదామిని మొహం మీదకు విలాసంగా సిగరెట్టు పొగను ఊది ''ఎందుకలా అరుస్తావ్?'' నేనిచ్చిన సుఖానికి మైమరిచి, సొమ్మసిల్లి పోయావు. ఇప్పుడు పేద్ద పతివ్రతలా కబుర్లు చెప్తున్నావు. మొత్తానికి నిన్ను అభినందించకుండా ఉండలేను. నీ గుండెలని ఎత్తుగా మెత్తగా, నీ పొట్టని చదునుగా, నీ నడుముని సన్నగా, పిరుదులని ఘనంగా బాగా మెయింటెయిన్ చేసావు. మొదటి బోణీ నాకు దక్కడం నా అదృష్టం. నిన్ను ప్రేమించాను అని అంటే చెప్పు చూపించి మహా ఫోజు కొట్టావు. పెళ్లికూడా కుదిరిపోయిందని, బడాయి కబుర్లు చెప్పి విర్రవీగావు. నీలాంటి వాళ్లని యిలాగే లొంగదీయాలి. లేకుంటే ప్రేమలు గుమ్మరించి, పైసలు ఖర్చు పెట్టినా, ప్రేమికుడికి ముద్దు కూడా యివ్వకుండా పెళ్లి మంత్రం పాడే జాతి మీది. అందుకే కబుర్లు కన్నా చేతలు చేసి సాధించేయాలని మా గురువుగారి సలహా. అదే పాటించాను. ఏం చేయగలవు? నన్ను ?నువ్వే కాదు ఎవరూ ఎవరినీ ఏమీ చేయలేరు.

ఫర్ ఎగ్జాంపుల్ నీ రూమ్మేట్ అదే వనజ నన్నేం చేయగల్గింది. నీలాగే నాల్గు తిట్టింది. ఏడ్చింది. నోరు మూసుకుంది. రేపు నువ్వూ అంతే! అని ఎంతో తేలిగ్గా మాట్లాడుతున్న దివాకర్‌ని చూస్తే గొంతు నొక్కి ఛంపేయాలన్నంత కసి తన్నుకొచ్చి ''ఫీ.. ఫీ... నీలాంటి వాడికి స్త్రీల

## ద్రోహం!



భార్య భర్తతో నీరసంగా చెప్పింది.

''ఈ అంతిమ ఘడియల్లో భార్యగా మీకు చేసిన ద్రోహం చెప్పాలని వుందండీ, ఆ రోజు మీరు దాచుకున్న ఆఫీసు డబ్బులు పదిహేనువేలు దొంగిలించింది నేనే. నన్ను క్షమించండి''.

''అయిందేదో అయిపోయింది... నీవు కూడా నన్ను క్షమించాలి. ఈ రోజు నీ తిండిలో విషం కలిపింది నేనే!''

–సిరిసిల్లా రశీద్ శిక్షక్ (దోన్కల్)

గురించి మాట్లాడే అర్హత లేదు. మన ఇంటి ఓనరు ఊరి నుండి రాగానే నీ బండారం బైటపెట్టి నీ పరువు బజారుకీడుస్తాను అని అంటున్న సౌదామిని మాటలకు రెండు చేతులు చరుస్తూ, వికటంగా నవ్వుతూ వెనక్కి ముందుకీ ఊగిపోతూ "ఏమిటీ ఇంటి ఓనరుకి చెప్పి నా పరువు బజారుకీడుస్తావా?" సరే అలాగే చెయ్యి. నీ శెలవు రోజున, నీ గదిలో, నీ మంచం మీద, నీ ప్రమేయం లేకుండా నీ శీలం పోగొట్టానని, నన్ను అల్లరి చేస్తావా?" చెయ్యి. విన్నవాళ్లందరూ నీకు గడ్డి పెట్టేలా చేయకపోతే కదా! అన్నట్లు మనలో మాట మన ఓనరమ్మకి ఇంటద్దె యివ్వడానికని వెళ్లి ఆమెని కూడా...

అని ఓ నిమిషమాగి... టట్టడాయ్ అని అంటున్న దివాకర్ మీదకు మరి తట్టుకోలేని ఆవేశంతో ఆడ సివంగిలా లంఘించి ఒక చేత్తో అతని కాలర్ పట్టుకొని మరో చేత్తో అతని చెంపలు టపటపా వాయించేస్తూ భోరున ఏడుస్తూ "దరిద్రుడా నీలాంటి వాళ్లని బ్రతకనీయ కూడదు" అని అరుస్తున్న సౌదామినిని ఒక తోపు త్రోసి తనని తాను సర్దుకుంటూ "యూ డర్టీ బిచ్ ఏదో కొంపలు మునిగినట్లు అలా గోల చేస్తావేం? యిది చాలా సహజం. ఆకలితో ఉన్న మగవారి ఎదురుగా పంచభక్ష్య పరమాన్నాలు వడ్డించిన విస్తరిలా మీ అందాలు ఆరబోసుకొని, మా ఎదుట తిరుగుతారు. మా ఆకలి కనిపెట్టి తృణీకరించుతారు. అమాయకులు భయస్తులు అయితే అవతలికి పోతారు. కాని నాలాంటి వాడయితే తెలివిగా వలపన్ని ఇలా ఆకలి తీర్చుకొంటారు" అని బైటకి వెళ్లబోతూ కిందకూలబడి ఉన్న సౌదామిని దగ్గరకు వచ్చి, ఆమె గుండెలపై చేయివేసి ఓ నొక్కు నొక్కి "కొసరు అంటే యిష్టం" అని వెకిలిగా నవ్వి వెళ్లిపోయాడు. అతడు వెళ్లిన వెంటనే తలుపులు మూసుకొని గుండెలు పగిలేలా ఏడ్చింది. అప్పటి నుండి ఒకటే ఆలోచన అతన్ని ఎలా దెబ్బ తీయాలి? అని, మనసుని కుళ్లబొడుస్తున్న జ్ఞాపకాల దొంతరలను బలవంతంగా మనసు నుండి నెట్టేసి తన ఆలోచనలను మరోవైపు మళ్లించే ప్రయత్నం చేస్తూ పచార్లు చేస్తోనే ఉంది సౌదామిని.

* * *

దివాకర్ మనసు ఆనందంతో ఉప్పొంగిపోతోంది. ఇంత వరకు ఎంత మందినో అనుభవించాడు. అందర్నీ వలపన్ని బలవంతంగానే అనుభవించాడు. అలాంటిది ఈ రోజు తనంతట తను ఓ సుందరి తనకి వలపుల పొందు ఇచ్చింది. ఆడవాళ్లు ఈ విషయంలో ఇంత ఉదారంగా ఉంటే మగవారెందుకు రెచ్చిపోతారు? అని అనుకొని తన వ్యూహాకి తానే నవ్వుకొన్నాడు. అతని కళ్ల ముందర జ్యోతి మెదిలింది. జ్యోతి నిజంగా బంగారు దీపంలా చూసేవారి గుండెల్లో గుబులు పుట్టిస్తుంది. ఆమెను చూపిన దగ్గరనుండి ఆమెని ఎలా స్వంతం చేసుకోవాలా అని వలలు పన్నేలోగా, విచిత్రంగా ఆమె తనను మాటల్లోకి దింపింది. జ్యోతి వనజకి పిన్ని వరస అవుతుందిట. ఏవో పరీక్షలు రాయడానికి వచ్చింది కాని ఆ పిల్లకి మగ యావ ఎక్కువ కామోసు!

పైట ఎప్పుడూ ఒంటి మీద ఉండదు. కూర్చున్నా నడుస్తున్నా ఎలా ఉన్నా చీర కూడా బరువయిపోయిందేమో! ఆమె ఒంటికి అన్నట్లు ఉంటుంది. ఆ ముచ్చు మొహాలిద్దరూ తనని చూడగానే మొహాలు ముటముట లాడిస్తున్నా జ్యోతి మాత్రం వాళ్లిద్దరూ ఆఫీస్‌కి వెళ్లిపోగానే తన దగ్గరికి వచ్చి స్వర్గాన్ని చూపిస్తోంది. ఇంకో నాల్గు రోజులలో జ్యోతి వెళ్లిపోయాక తనకి ఎంత బోరుకొడుతుందో? ఈ నెల్లాళ్లలో కనీసం పదిరోజులు లీవు పెట్టేసాడు. వీలుని బట్టి జ్యోతి వాళ్ల ఊరు ట్రాన్స్‌ఫర్ చేయించుకోవాలి అని మనసులో ఉత్సాహపడ్తూ ఆ రోజు డాక్టర్ దగ్గరికి వెళ్లాలని గుర్తు వచ్చి డాక్టరు దగ్గరికి బయల్దేరాడు దివాకర్. వెళ్లేటప్పుడు జ్యోతి కన్పిస్తుందేమో! ఓ 'ఫ్లయింగ్ కిస్' యిద్దామని చూసాడు. కాని జ్యోతి కన్పించలేదు. లోపలుందేమో! అనుకొని బైటకి వచ్చేసాడు.

★ ★ ★

డాక్టర్ దగ్గరి నుండి బయటకు వచ్చిన దివాకర్ మనస్సు మనస్సులో లేదు. ఇలా ఎలా జరిగింది? జ్యోతికిది తొలి అనుభవం అని చెప్పింది. జ్యోతితో ఆ సంబంధం ఏర్పడక ముందు ఏ కాంప్లికేషన్సు లేవు. జ్యోతి తరువాత ఏ ఆడదాన్ని తాకలేదు. మరి తనకి ఎయిడ్స్ రావడం ఏమిటి? పెళ్లికి కూడా పనికి రాని రోగం తనకి రావడం మరి కొద్ది కాలంలోనే తాను కన్నుమూస్తాననడం ఇదంతా నిజమేనా? అని అనుకుంటున్న కొద్దీ తన పరిస్థితికి కారణం జ్యోతి అన్పించి ఈ విషయం ఏదో ఆమెనే అడగాలి అనుకొని జ్యోతిని నిలదీశాడు. తన భయాన్ని అనుమానాలని విన్న జ్యోతి పక్కున నవ్వుతుంటే కారం రాసుకున్నట్లయి భగ్గుమని పోయాడు. అతని ఫీలింగ్స్ అన్నీ కనిపెట్టిన జ్యోతి ''అవునోయ్ చవటా! నాకు సిఫిలిస్ ఉంది, ఎయిడ్స్ వ్యాధి ఉంది. ఉండకూడని రోగాలు అన్నీ ఉన్నాయి. అవన్నీ నీకు ఎక్కించే వ్యాపార ఒప్పందం మీదనే నేను ఇక్కడికి వచ్చాను. నేను పోయినా నా కూతురికి ఏ లోటూ రాకూడదు అనుకుంటే నాకు డబ్బు కావాలి. ఆ డబ్బు యిస్తాము, మా పక్కింటి దివాకర్‌కి పడక సుఖం యియ్యి అని నన్ను కోరారు వనజా, సౌదామిని. ఎలా నిన్ను ట్రాప్ చెయ్యాలో చెప్పారు. నీకు ఆ రోగాలు వచ్చాయని తెలిసేవరకు ఉంటానన్నాను. ఉన్నాను. ఇంక ఇవాళే నా ప్రయాణం''అని అంటున్న జ్యోతి మాటలకు దివాకర్ స్థంభించిపోయాడు. అతని చెవుల్లో తనన్నమాట 'ఎవరూ ఏమీ చేయలేరు' అన్న మాట రివర్సుగా 'ఎవరయినా ఏమయినా చేయగలరు' అని ప్రతిధ్వనించసాగింది.

★

